అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక

ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 132 | గురువారం 19-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

చెక్ బౌన్స్ కేసు..

బండ్ల గణేష్ కి ఏడాది జైలు





ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్

- విమానాశ్రయంలో అమెరికా అధ్యక్షుడిని హత్తుకున్న చైనా అధినేత
- ఎపెక్ సమావేశాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామాలు
- రేపు ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ కీలక భేటీ
- షెంజెన్‌కు చేరుకున్న జపాన్ ప్రధాని సనేయి టకాయిచి

8లో

మండల, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాల తేదీలు ఖరారు

-ఈ నెల 19న మండల పరిషత్‌లు, 20న జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు
-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

- ఈ నెల 19న ఎంపీపీలు, ఉపాధ్యక్షుల ఎన్నిక
- 20న జెడ్పీ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక
- కో-ఆప్టెడ్ సభ్యుల ఎంపికకు ప్రత్యేక సమావేశాలు
- ఇప్పటికే సమావేశాల నిర్వహణకు నోటిఫికేషన్లు జారీ
- తొలి సమావేశం తేదీ నుంచే ఐదేళ్ల పదవీకాలం ప్రారంభం
- రాజ్యాంగ, పంచాయతీరాజ్ చట్ట నిబంధనల మేరకు నిర్ణయం
- వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



అమరావతి, **సత్యదీపిక ఉదయం** రాష్ట్రంలోని మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు సంబంధించి తొలి సమావేశాల నిర్వహణ తేదీలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఈ నెల 19వ తేదీన మండల ప్రజా పరిషత్‌లకు, 20వ తేదీన జిల్లా ప్రజా పరిషత్‌లకు తొలి సమావేశాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తిచేసి ఫలితాలను ప్రకటించినట్లు తెలిపారు. అనంతరం మండల పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నిక కోసం నవంబర్ 19న, జిల్లా పరిషత్‌ల కో-ఆప్టెడ్ సభ్యులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక కోసం నవంబర్ 20న ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసినట్లు ఎన్నికల కమిషనర్ పేర్కొన్నారు. 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్లు 153(3), 181(4) ప్రకారం సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం ఎన్నికైన సభ్యులతో మండల, జిల్లా పరిషత్‌ల తొలి సమావేశాలు నిర్వహించి అధ్యక్ష, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల ఎన్నిక చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. అదేవిధంగా, ఈ చట్టంలోని సెక్షన్లు 153(5), 154(అఅ), 181(6), 182(అఅ) ప్రకారం మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికైన సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌ల ఐదేళ్ల పదవీకాలం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిర్ణయించిన తొలి సమావేశం తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కె తో పాటు 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ నవంబర్ 19న మండల ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ తేదీగా, నవంబర్ 20న జిల్లా ప్రజా పరిషత్‌ల తొలి సమావేశ తేదీగా నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఈ తేదీల నుంచే సంబంధిత మండల, జిల్లా పరిషత్‌ల ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభమవుతుందని నిర్వహించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు.

రాప్తాడు బాలిక ఒక ఫైటర్

- త్వరలోనే కోలుకుని వస్తుంది
- చిన్నారి ప్రాణాలు కాపాడిన వైద్యులకు కృతజ
- వెంటిలేటర్ అవసరం లేకుండానే శ్వాస తీసుకుంటున్న చిన్నారి
- స్వయంగా ఆహారం తీసుకుంటూ.. అడుగులు వేస్తున్న బాలిక
- డిశ్చార్జ్ తర్వాత కూడా కుటుంబానికి ప్రభుత్వ అండ
- మానసిక వైద్యం, ఫిజియోథెరపీకి ప్రత్యేక ఏర్పాట్లు
- చిన్నారి ప్రాణాలు కాపాడిన మణిపాల్ వైద్యులకు మంత్రి కృతజ్ఞతలు
- బాలిక ఆరోగ్యంపై వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష
- మంత్రి నారా లోకేశ్ భావోద్వేగం



అమరావతి, **సత్యదీపిక ఉదయం** రాప్తాడులో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్యంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం అందుతున్న వైద్యం, కోలుకుంటున్న తీరు, డిశ్చార్జ్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బాలిక ఆరోగ్యంలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్ సాయం లేకుండానే శ్వాస తీసుకుంటోందని, ఆక్సిజన్ స్థాయిలు నిలకడగా ఉన్నాయని వివరించారు. నోటి ద్వారా ఆహారం తీసుకుంటోందని, ప్రధాన గాయాలు మానిపోవడంతో కుట్లు కూడా తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఇతరుల సహాయంతో నడుస్తోందని, గతంతో పోలిస్తే ఎక్కువ అడుగులు వేయగలుగుతోందని పేర్కొన్నారు. కుడిచేత్తో నీళ్ల గ్లాసు పట్టుకుంటోందని, పెన్ను పట్టుకుని రాసేందుకు అవసరమైన శిక్షణ కూడా ఇస్తున్నామని తెలిపారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకుంటోందని, రెండు రోజుల క్రితం నవ్వమని అడిగితే నవ్విందని వైద్యులు వివరించారు. బాలికలో ఆత్మవిశ్వాసం పెరుగుతోందని, త్వరలోనే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని వైద్య బృందం వెల్లడించింది.

వైద్యుల మాటలపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆ చిన్నారి నిజమైన ఫైటర్. ప్రాణాలతో ధైర్యంగా పోరాడి ఇప్పుడు వేగంగా కోలుకుంటోంది. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినంత మాత్రాన మా బాధ్యత తీరిపోదు. ఆ అమ్మాయి మన బిడ్డ. తను శారీరకంగా, మానసికంగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడిపే వరకు ఆ కుటుంబానికి పూర్తి అండగా ఉంటాం అని మంత్రి స్పష్టం చేశారు. చిన్న వయసులోనే తీవ్రమైన గాయాన్ని ఎదుర్కొన్న ఆ బిడ్డకు వైద్యంతో పాటు మానసిక ధైర్యం, ఆప్యాయత ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఇజ్రాయెల్‌తో భారత్ కీలక ఒప్పందం

- రూ.1,976.40 కోట్లతో ఒప్పందంలిలి
- ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రక్షణ శాఖ డీల్
- బరాక్ క్షిపణి వ్యవస్థలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్
- పాత సాంకేతికతకు స్వస్తి.. కొత్త విడిభాగాల ఏర్పాటు
- శత్రు క్షిపణులు, గగనతల దాడులను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలులిలి
- భారత యుద్ధనౌకల రక్షణ సామర్థ్యం మరింత పటిష్టం



ఢిల్లీ, **సత్యదీపిక ఉదయం**

భారత నావికాదళానికి చెందిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ ఆధునికీకరణ కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రూ.1,976.40 కోట్ల కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బుధవారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై ఇరుదేశాలకు చెందిన అధికా రులు సంతకాలు చేశారు. దీంతో భారత నావికా దళ యుద్ధనౌకలపై ఉన్న బరాక్ క్షిపణి వ్యవస్థల్లోని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను సమగ్రంగా ఆధునికీకరిస్తారు. పాత సాంకేతికత స్థానంలో కొత్త విడిభాగాలను అమర్చే అబోలెసెన్స్ మేనేజ్‌మెంట్ ప్రక్రియను కూడా ఈ ఒప్పందంలో భాగంగా నిర్వహి స్తారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా శత్రు దేశాల క్షిపణులు, ఇతర గగనతల దాడుల నుంచి భారత యుద్ధ నౌకలకు మరింత బలమైన, ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల రక్షణ సామర్థ్యం లభిస్తుంది.

బరాక్ క్షిపణి వ్యవస్థ అనేది యుద్ధ నౌకల పైనుంచి గగనతల ముప్పులను సమర్థవంతంగా అడ్డుకునే ఓ కీలకమైన రక్షణ కవచం. ఈ ఒప్పందంతో నావికాదళ సామర్థ్యం మరింత పటిష్టం అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

చెక్ బౌన్స్ కేసు.. బండ్ల గణేష్ కి ఏడాది జైలు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కు న్యాయస్థానంలో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 95 లక్షల భారీ జరిమానా విధిస్తూ ఒంగోలు కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి గుంటూరు జిల్లా ముప్పాళ్ల గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి, బండ్ల గణేష్ తన నిర్మాణ సంస్థ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట రూ. 95 లక్షల విలువైన చెక్కును ఇవ్వడం జరిగింది.

అయితే బ్యాంక్ ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయ్యింది. డబ్బుల చెల్లింపు విషయంలో సరైన స్పందన లేకపోవడంతో బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం నేరం రుజువు కావడంతో బండ్ల గణేష్‌ను దోషిగా తేల్చింది. ఏడాది జైలు శిక్ష, రూ. 95 లక్షల జరిమానాతో పాటు.. కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా ఆయనే పూర్తిగా భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

కాగా, ఈ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు బండ్ల గణేష్‌కు నెల రోజుల గడువు లభించినట్లు సమాచారం. గతంలోనూ 2017లో దర్శకుడు వక్కంతం వంశీకి సంబంధించిన వ్యవహారంతో సహా పలు చెక్ బౌన్స్ కేసుల్లో బండ్ల గణేష్‌కు కోర్టులు శిక్షలు విధించగా, ఆయన హైకోర్టుల్లో అప్పీల్‌కు వెళ్లాడు. తాజాగా ఒంగోలు కోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి టాలీవుడ్ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టాలీవుడ్ సినిమాలు

ఇక కోర్టు తీర్పుపై బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థలపై నాకు అపారమైన గౌరవం ఉంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వ్యవస్థకు ఒక ప్రత్యేకమైన గౌరవం, బాధ్యత ఉన్నాయి. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు, అక్కడి నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయం కోరేందుకు రాజ్యాంగం మనకు అవకాశం కల్పించింది. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసంతో, చట్టాన్ని గౌరవిస్తూ ముందుకు సాగడమే నా నమ్మకం' అంటూ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై హైకోర్టు ఆగ్రహం



వైఎస్సార్‌జిల్లా: పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దగ్గరుండి అభ్యర్థులతో నామినేషన్ వేయించాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీ ఎన్నికల నామినేషన్లలో అక్రమాలపై వైఎస్సార్‌సీపీ హైకోర్టును ఆశ్రయించింది. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి, చక్రాయపేటల్లో అరాచకంపై పిర్యాదు చేసింది. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని కోర్టుకు విన్నవించింది. రెండు మండలాల్లో 21 గ్రామ పంచాయతీల్లో అడ్డుకున్నారని కోర్టుకు తెలిపింది. వైఎస్సార్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆ 21 గ్రామాల్లో దగ్గరుండి నామినేషన్లు వేయించాలని హై కోర్టు ఆదేశించింది.

ఏలూరు జిల్లాలో పెద్దపులి కలకలం..

డ్రోన్ కెమెరాలకు చిక్కిన పులి జాడ!



ఏలూరు, నవంబరు 18: ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ముసునూరు మండలం రమణక్కపేట అటవీ ప్రాంతంలోని కొండగట్టుపై సేదతీరుతున్న పెద్దపులిని ప్రత్యేక రెస్క్యూ బృందం డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించింది. పగటిపూట విశ్రాంతి తీసుకుంటూ, రాత్రి వేళల్లో సంచరించడం పెద్దపులుల సహజ లక్షణమని ఫారెస్ట్ రేంజర్ తెలిపారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. గతంలో పులి మెడకు అమర్చిన జీపీఎస్ ట్రాకింగ్ కాలర్ సాయంతో దాని కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

అరకులోయలో యువతి అనుమానాస్పద మృతి

అల్లూరి జిల్లా, నవంబరు 18 : అల్లూరి జిల్లాలోని అరకులోయలో యువతి అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. చొంపి జంక్షన్ సమీపంలోని హైవే బ్రిడ్జి కింద వాగులో యువతి మృతదేహం లభ్యమైంది. మృతురాలిని డుంబ్రిగుడ మండలం గుంటగన్నెల గ్రామానికి చెందిన ఐటీఐ విద్యార్థిని మీనా (20)గా గుర్తించారు. యువతి ముఖంపై తీవ్ర గాయాలు ఉండటంతో, ఆమెను కొట్టి హత్య చేసి వాగులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యువతిది అనుమానాస్పద మృతిగా అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్



వైఎస్సార్ జిల్లా: కడప జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని వైఎస్సార్సీపీ ఆరోపించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్ రెడ్డి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రిమ్స్‌కు చేరుకుని ఆయనను పరామర్శించారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇతర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను కూడా ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలన సరిగా లేకపోవడంతో ఓడిపోతామనే భయంతోనే దాడులకు దిగుతున్నారని విమర్శించారు. కడప జిల్లాలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలపై ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులు చేయడం కాకుండా, నామినేషన్లు వేసి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తేల్చుకోవాలని టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్ విసిరారు.

ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్



షెంజెన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్నారు. ఇవాళ ఆయన చైనాలోని షెంజెన్ చేరుకున్నారు. అక్కడ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్.. ట్రంప్‌కు స్వాగతం పలికారు. విమానం దిగిన తర్వాత ట్రంప్‌ను జిన్‌పింగ్ హత్తుకున్నారు. ట్రంప్ రాక సందర్భంగా రెడ్‌కార్పెట్ పరిచారు. ఇదే సంవత్సరం జిన్ పింగ్ అమెరికాలో టూర్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వాషింగ్టన్‌లో విమానాశ్రయానికి వెళ్లి ట్రంప్ స్వాగతం పలికారు. అయితే ఎపెక్ సమావేశాల్లో పాల్గొనేందుకు ట్రంప్ షెంజెన్ చేరుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి రేపు ముగ్గురు సమావేశంకానున్నారు. జపాన్ ప్రధాని సనేయి టకాయిచి కూడా షెంజెన్ చేరుకున్నారు. తొలిసారి ఆమె చైనాలో పర్యటిస్తున్నారు. తైవాన్ అంశంలో ఈ రెండు దేశాల మధ్య ఇటీవల మాటల యుద్ధం సాగింది.మరో వైపు అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన ఏఐ చిప్స్ సరఫరాను చైనాకు నిలిపివేసింది. చైనా మహిళతో రిలేషన్‌లో ఉన్నట్లు చెప్పిన ఎన్విడియా సీఈవో జేన్సన్ హువాంగ్ కొన్ని రోజుల క్రితం ఆ కంపెనీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అలిస్ హువాంగ్ వ్యాపారి కాదు అని, ఆమెకు చైనా ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అయితే చిప్స్ తయారీలో నెంబర్ వన్ అయిన ఎన్విడియా.. తన కంపెనీ ఉత్పత్తులను చైనాకు అమ్మరాదు అని నిర్ణయించింది.

పులివెందులలో ఉద్రిక్తత..

పలుచోట్ల వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు



కడప, నవంబర్ 18: జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల నేపథ్యంలోనే పలు ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ప్రధానంగా చక్రాయపేట, వేంపల్లి, వేముల మండలాల్లో గొడవలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు తీవ్రరూపం దాల్చి ఏకంగా దాడులకు దారితీసినట్లు తెలుస్తోంది.చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లిలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు వేముల మండల కేంద్రంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. వేంపల్లెలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేత సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన జనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రోడ్డుపై బైఠాయించి వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నాకు దిగారు. పులివెందుల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నిజాంపేట్‌లో కల్తీ మద్యం దందా.. లిక్కర్ మార్ట్ యజమాని అరెస్ట్

హైదరాబాద్, నవంబర్18: నగరంలోని నిజాంపేట్‌లో కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్న లిక్కర్ మార్ట్ యజమాని గంధం ప్రవీణ్ గౌడ్‌ను ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి నకిలీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ప్రవీణ్ గౌడ్‌తోపాటు స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాటిళ్లను నిజాంపేట ఎక్సైజ్ స్టేషన్‌లో డీటీఎఫ్ అధికారులు అప్పగించారు.లిక్కర్ మార్ట్‌ను సీజ్ చేశారు. కొంతకాలంగా ప్రవీణ్ గౌడ్ కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు గుర్తించారు. ఖరీదైన మద్యం బాటిళ్ల మూతలు తీసి.. అందులో కొంత మద్యాన్ని తొలగించి అతడు నీరు, చీప్ లిక్కర్ కలుపుతున్నట్లు కనుగొన్నారు. ఇలా అసలు మద్యానికి బదులుగా నాసిరకం మద్యం విక్రయిస్తున్నాడని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ప్రీమియం, మీడియం బ్రాండ్ మద్యం బాటిళ్లే లక్ష్యంగా ప్రవీణ్ గౌడ్ ఈ కల్తీ దందా నిర్వహిస్తున్నాడని ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు వివరించారు.

లోకేష్‌పై కొడాలి నాని ఆగ్రహం



గుడివాడ: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.9,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే చెల్లించామని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీంతో పేద విద్యార్థులు చదువులు కొనసాగించలేక మధ్యలోనే విద్యకు దూరమయ్యే దుస్థితి ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు. గుడివాడలో ఆయన మాట్లాడిన వీడియోను ఆయన మీడియాకు విడుదల చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు అందాల్సిన విద్యాదీవెన,

ఏడాదికి ఒకసారి వసతిదీవెన నిధులను క్రమం తప్పకుండా విడుదల చేశామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ కారణంగా చివరి త్రైమాసికానికి సంబంధించిన బకాయిలు మాత్రమే మిగిలాయని, అంతేకాకుండా గతంలో 2014--19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం వదిలివెళ్లిన సుమారు రూ.2 వేల కోట్ల బకాయిలను సైతం జగన్ ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

వైఎస్ భారతిని తిడితే ఎందుకు ఖండించడం లేదు?

సోషల్ మీడియా వేదికగా జనసేనకు చెందిన సైకోలు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా వైఎస్ భారతిపై అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దాడులకు దిగుతుంటే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? తన భార్యను అవమానించారని గతంలో గుక్కపట్టి ఏడ్చిన చంద్రబాబు, తన తల్లిని దూషించారని ఆవేదన వ్యక్తం చేసిన లోకేష్.. నేడు వైఎస్ భారతిపై ఇంతటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మహిళలపై జరిగే అవమానాలను రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన బాధ్యత లేదా? జనసేనకు చెందిన వ్యక్తులు చేస్తున్న ఈ నీచమైన వ్యాఖ్యలను కూటమి నాయకులు ఎందుకు ఖండించడం లేదు? వారి మౌనం వారి రాజకీయ సంస్కారాన్ని తెలియజేస్తోంది.

మీ మంచికే చెప్తున్నా, రాజీనామా చేసి ఎక్కడికైనా పారిపోండి

ఎన్నికల స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగితే వైఎస్సార్‌సీపీదే విజయం

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే ధైర్యం చంద్రబాబు ప్రభుత్వానికి లేదని ఇప్పటికే అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ బలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి రాయలసీమ నుంచి పల్నాడు వరకు సుమారు 17 మున్సిపాలిటీల్లో, అనేక జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోలీసులను,

ఆకుల భవానికే మేయర్ సీటు

జనసేన నాయకులు స్పష్టీకరణ- బి సీట్లు దక్కని వారికి పార్టీలో స్థానం





కాకినాడ, నవంబర్ 18: కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా ఆకుల భవానీకే సీటు ఇచ్చామని జనసేన నేతలు ప్రకటించారు.

బుధవారం కాకినాడలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నివాసంలో పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న ఆకుల ప్రవీణ్ భార్య భవానికే సీటు ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఊహాగానాలు వచ్చాయని భవానీకి సీటు మారుస్తారని ప్రచారం జరిగినా జనసేనాని పవన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. కూటమి ధర్మంలో భాగంగా నామినేషన్ దాఖలు చేసిన వారందరికీ సీట్లు రావని సంయమనం పాటించి ఉపసంహరించుకోవాలని ఎంపీ సూచించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), నగర జనసేన అధ్యక్షుడు తోట సుధీర్ మాట్లాడుతూ 66 డివిజన్లకు గాను జనసేనలో సుమారు 22 మందికే పోటీ చేసేందుకు అవకాశం వస్తుందని అందువల్ల సీటు రానివారు నిరాశ చెందవద్దని సూచించారు. వైసీపీలో కొందరు పాత నేరస్తులు ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని అలా అలజడులు సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మేయర్ అభ్యర్థి ఆకుల భవాని మాట్లాడుతూ తన భర్త ప్రవీణ్ సాధారణ కార్యకర్తగా జనసేన పార్టీలో ప్రారంభం నుంచి పనిచేస్తున్నారని ఇది కార్యకర్తకు ఇచ్చిన గుర్తింపుని చెప్పారు. కాకినాడను అభివృద్ధి చేసేందుకు తన వంతు ఎనలేని కృషి చేస్తానని భవాని చెప్పారు.

ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, కుడా చైర్మన్ తలాటం సత్య, పెండెం దొరబాబు, బుర్ర దివ్య సునీత తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం ఎంపీపీల ఎన్నిక కార్యాచరణపై దిశానిర్దేశం విప్ బొమ్మిడి నాయకర్



నర్సాపురం నవంబర్ 18 సత్య దీపిక ఉదయం విలేకరి.
నరసాపురం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీలు మరియు ఎంపీటీసీలతో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారురేపు జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు ఎంపీపీల ఎన్నిక ప్రక్రియకు సంబంధించిన కార్యాచరణపై ఉభయ నేతలు ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేసి దిశానిర్దేశం చేశారు. కూటమి స్ఫూర్తితో, పూర్తి సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నియోజకవర్గ స్థాయి పోటీల విజేతలకు అభినందనలు!



ముమ్మిడివరం, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయం విలేకరి): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2026 మరియు ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా ముమ్మిడివరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి క్విజ్ మరియు వ్యాసరచన పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాస్వామ్యం, ఓటు హక్కు ప్రాధాన్యతపై తమ ప్రతిభను చాటుకున్నారు. వ్యాసరచన పోటీలో కాట్రేనికోన మండలం చెయ్యేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.జె. శ్రీవాణి, దొంతికుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.ధన్యశ్రీ విజేతలుగా నిలవగా, క్విజ్ పోటీలో ముమ్మిడివరం రవీంద్ర పాఠశాల విద్యార్థిని ఎ.వై.ఎస్.ఎన్. ప్రియాశ్రీ, ముమ్మిడివరం మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్. సిరి నిధిశ్రీ విజయం సాధించారు. అనంతరం మండల విద్యాశాఖ ధికారి-2 ఆర్. ఉదయభాస్కర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విజేతలను అభినందిస్తూ, చిన్నతనం నుంచే విద్యార్థులలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని, విజేతలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

మందసలో కూటమి ఐక్యతకు నాయకుల పిలుపు

- సర్పంచ్ అభ్యర్థి దేవరశెట్టి మార్కండేయులు విజయానికి సమష్టి కృషి చేయాలి: గౌతు శివాజీ





మందస నవంబర్18 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):
రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మందస మేజర్ పంచాయతీలో కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ పిలుపునిచ్చారు. కూటమి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దేవరశెట్టి మార్కండేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.మందసలోని ఎస్.ఆర్. కళ్యాణ మండపంలో గౌతు శ్యామసుందర శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కూటమి నాయకులు పాల్గొని ఎన్నికల విజయంపై చర్చించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మార్కండేయులుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఎన్నికల ప్రచారంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు.పార్టీల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలకు అవకాశం ఇవ్వకుండా కూటమి ఐక్యతను క్షేత్రస్థాయిలో చాటాలని నాయకులు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటర్ల మద్దతు కూడగట్టాలని, ప్రతి కార్యకర్త ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మందస మండల పార్టీ అధ్యక్షుడు, కూటమి నాయకులు, మందస వైశ్య సంఘ ప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ం

వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న రావులపాలెం మాజీ జెడ్పీటీసీ

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



రావులపాలెం, నవంబర్ 18.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
గ్రామ పంచాయతీ ఎన్నికల వేల కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీ కి గట్టి షాక్ తగిలింది. రావులపాలెం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, శ్రీనివాస్ కు రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

జైలు న్యాయ సహాయ కేంద్రాన్ని పరిశీలుస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీ లక్ష్మి



నర్సాపురం నవంబర్ 18 సత్య దీపిక ఉదయం విలేకరి.
ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీ లక్ష్మీ ఈ రోజు మధ్యాహ్నం నర్సాపురం ఉప కారాగారాన్ని ఆకస్మిక తనిఖీ లో భాగంగా , నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహారం , అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు , ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. అత్యాశకు పోయి నేర చరిత్రను కలిగి ఉండడం కంటే ఉన్నదానితో సంతృప్తిగా కుటుంబ సభ్యులతో ఉంటడం మంచిదని, ప్రతి ఒక్కరు మంచి పరివర్తనతో బయటికి వెళ్లాలన్నారు. వంటశాలను, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. తాజా కూరగాయలు మాత్రమే వాడాలని జైలు ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని జైల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, ప్రిజన్ ప్యానల్ న్యాయవాది ఎన్. ఆనంద బాబు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. పుల్లాజీ,పారా లీగల్ వాలంటీర్ డి. వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాదారణ ఉన్న నిస్వార్థ సేవా గుణం కలిగిన గంగనాపల్లి సర్పంచ్ అభ్యర్థి ముమ్మిడి సుభాష్.



కాకినాడ రూరల్ నవంబర్ 18 న్యూస్ :
కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం స్థానిక గంగనాపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా ముమ్మిడి సుభాష్.పోటీ లో ఉన్నారు. కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ముమ్మిడి వి.వి. సుభాష్ కి మద్దతుగా ముమ్మిడి రాజబాబు ఎన్నికల ప్రచారం ముమ్మరంలో భాగంగా హాజరైనారు. ప్రతాప్ నగర్ బ్రిడ్జి దగ్గర నుంచి రామిరెడ్డి నగర్,చైతన్య నగర్, టీచర్ కాలనీ సమీపంలో ఉన్న ఓటర్ లను కలిసి వారికి అండగా నిలుస్తామని ప్రజల కోసం పనిచేసే వ్యక్తులలో ఏకైక నాయకుడు అని ఆపద అనగానే ముందు ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజల కు ఏ కష్టము వచ్చినా ఎల్లప్పుడూ వాళ్ళకి సేవలు అందిస్తానాను. పత్రిక పూర్వకంగా మాట్లాడుతూ తెలిపారు.

ప్రచారంలో ప్రమోద్ స్పీడ్ సర్పంచ్ రేసులో ముందంజ



తాళ్లపూడి 18 నవంబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్లపూడి మండలం ప్రక్కలంక పైడిమట్ట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా డాక్టర్ జొన్నకూటి వెంకట ప్రమోద్ కుమార్ ప్రచారంలో హోరాహోరీగా ముందుకు సాగుతున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నేడు పక్కిలంక గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు దీనిలో భాగంగా పెద్దలు నాయకులు, మహిళలు యువత ప్రచారాన్ని స్పీడ్ పెంచారు. ఈ కార్యక్రమంలో, సీతారామన్న, కొప్పాక చిట్టిబాబు, పోసియ్య, అవినాష్, ఆనంద్, విమల్, వినోద్, చిన్నబాబు, సత్యానందం, కిరీట్, రాజా, సునీల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడే ఎంపీపీ ఎన్నిక



తాళ్లపూడి 18 నవంబర్ సత్యదీపిక ఉదయం:- ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నిక గురువారం జరగనుందని తాళ్లపూడి ఎ.ఆర్వో బి.అమ్మి రాజు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన ఎంపిటిసి సభ్యులుతో ముందుగా సమావేశం ఏర్పాటు చేసి కో-ఆప్టడ్ మెంబెర్ ఎన్నిక ఉదయం 10 గం. లకు జరగనుందని తెలిపారు. ఎంపిటిసి లు కనీస హాజరు(కోరం)తో ఎన్నిక జరుగుతుందని అన్నారు. అనంతరం పార్టీ విప్ జారీ చేసాక ఎంపిటిసి లతో ప్రమాణ స్వీకారం చేయిస్తామని అన్నారు
. ఎంపీపీ అభ్యర్థి కి పార్టీ 'బి' ఫార్మ్ జారీ చేసినా లేక ఎంపీపీ అభ్యర్థిగా ఒక సభ్యుడు ప్రతిపాదించి, ఒక సభ్యుడు బలపరిచే విధానంలో కూడా ఎంపీపీ ఎన్నిక నిర్వహిస్తామని, అలాగే వైస్ ఎంపీపీ ఎన్నిక పూర్తి చేస్తామని తెలిపారు.
కొరం లేకుంటే కో-ఆప్టెడ్ మెంబెర్ ఎన్నిక కూడా జరగదని వెల్లడించారు.



లక్ష్మినేశ్వరం దేవుడి తోటలో పరసా లక్ష్మీ దుర్గ మురళి భారీ ఎన్నికల ప్రచారం

నరసాపురం నవంబర్ 14 సత్య దీపిక ఉదయం విలేఖరి.

నర్సాపురం మండలంలక్ష్మినేశ్వరం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థి పరసా లక్ష్మీ దుర్గ మురళి తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పరస శ్రీను ఆధ్వర్యంలో లక్ష్మినేశ్వరం దేవుడి తోట ప్రాంతంలో భారీ స్థాయిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు గ్రామస్తుల నుండి విశేష స్పందన: దేవుడి తోటలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ, తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజల నుండి అభ్యర్థికి ఘన స్వాగతం లభించింది. అభివృద్ధి హామీలు: గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని పరసా లక్ష్మీ దుర్గ మురళి హామీ ఇచ్చారు. భారీ జనసమీకరణ: పరస శ్రీను నేతృత్వంలో జరిగిన ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, యువత, మహిళలు మరియు మద్దతుదారులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో హోరెత్తించారు

లక్ష్మినేశ్వరం గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు వేసి, పరసా లక్ష్మీ దుర్గ మురళిని భారీ మెజారిటీతో గెలిపించాలని పరస శ్రీను బాలం నాగేశ్వరరావు మరియు నాయకులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గొల్లపల్లి గోపి జన్మదిన వేడుకలు!



ముమ్మిడివరం, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయం విలేకరి): ముమ్మిడివరం మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి జన్మదిన వేడుకలు ముమ్మిడివరంలో కూటమి నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. నాయకులు అందరూ గోపికి శుభాకాంక్షలు తెలపగా, విచ్చేసిన కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు గోపిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీడీపీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ గుబ్బల గంగా రత్న భవాని వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ చైర్మన్ భాగ్యశ్రీ, టౌన్ అధ్యక్షులు కట్టా సత్తిబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, అన్న క్యాంటీన్ చైర్మన్ ములపర్తి బాలకృష్ణ, చింతలపూడి బాబూరావు, కౌన్సిలర్లు సాధనాల వెంకటదుర్గాలక్ష్మి, రెడ్డి సుబ్బారావు, బొక్క రుక్మిణి, దొమ్మేటి వెంకటేశ్వరరావులతో పాటు ఎస్.ఎం.ఎస్. ప్రసాద్, నిమ్మకాయల విష్, కాకి మాణిక్యం, సత్తిబాబు, నడింపల్లి శ్రీనివాసరాజు, బట్టు రమేష్, పిల్లి నాగరాజు, శీలం వెంకటరమణ, కాశి లాజర్, రెడ్డి వీరబాబు, కుడుపూడి శ్రీధర్, నితిపూడి వంశీ, వాసంశెట్టి అమ్మాజీ, కుడుపూడి మల్లేశ్వరి, మెండీ కమల, మాదల పరంకుసం, రామాయణం పల్లంరాజు, శ్రీధర్, గంటి రాజు, గెద్దం దిలీప్, సానబోయిన చంటి, గెద్దం శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



ప్రసవ వేదనలో వినిపించే పాట

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద కళాకారిణి విఠాబాయి జీవిత కథ ఆధారంగా రూపొందించిన చిత్రం 'ఈథా'. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించింది. లక్ష్మణ్ ఊటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ సినిమాలోని తొలి గీతం 'జీ జీ రే జీ'ని విడుదల చేశారు. ఈ పాట ద్వారా విఠాబాయి జీవితంలో జరిగిన ఓ వాస్తవ సంఘటనను చూపించారు.

తొమ్మిది నెలల గర్భిణిగా ఉన్న విఠాబాయికి ప్రదర్శన జరుగుతున్న సమయంలోనే పురిటి నొప్పులు మొదలవుతాయి. వెంటనే వేదిక వెనక్కి వెళ్లి.. ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆమె ఆ తర్వాత తన ప్రదర్శనను కొనసాగిస్తుంది. ప్రసవ వేదనలో సైతం పాటను వదిలిపెట్టని ఈ అసాధారణ ఘట్టాన్ని పాటలో హృద్యంగా తెరకెక్కించారు. ఈ పాటలో శ్రద్ధాకపూర్ సంప్రదాయ నౌవారీ చీరలో లావణి నృత్యం చేస్తూ కనిపించారు. అజయ్- అతుల్ సంగీతాన్నందించిన ఈ పాటను శ్రేయా ఘోషల్ అద్భుతంగా ఆలపించారు. ప్రస్తుతం ఈ పాట అందరిని ఆకట్టుకుంటున్నది.

పృథ్వీ షా అట్టర్ ప్లాప్..

అయినా జట్టు సంచలన విజయం



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2026లో మహారాష్ట్ర ఎట్టకేలకు బోణీ కొట్టింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత ఎలైట్ గ్రూప్-సి మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో మహారాష్ట్ర విజయం సాధించింది. చివరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ పోరులో ఆఖరి బంతికి మహారాష్ట్ర గట్టెక్కింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన హిమాచల్ ప్రదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఓపెనర్ ఏకాంత్ సేన్ (73 నాటౌట్; 55 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధశతకంతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. మహారాష్ట్ర బౌలర్లలో విక్కీ ఓస్త్వాల్ (2/15), వివేక్ షెలార్ (2/32) తలో రెండు వికెట్లు పడగొట్టారు.

అనంతరం 146 పరుగుల లక్ష్య ఛేదనలో మహారాష్ట్రకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లోనే ఓపెనర్లు అర్షిన్ కులకర్ణి (0), కెప్టెన్ పృథ్వీ షా (1) వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో పడింది. ఈ సమయంలో సాహిల్ పరాఖ్ (35; 25 బంతుల్లో 6 ఫోర్లు), రుషికేశ్ సోనావనే (42; 33 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మూడో వికెట్‌కు 75 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు.

అయితే వీరిద్దరూ ఔటయ్యాక హిమాచల్ బౌలర్ రోహిత్ కుమార్ (4/22) ధాటికి మహారాష్ట్ర వరుస వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. చివరి ఓవర్లో మహారాష్ట్ర విజయానికి 11 పరుగులు అవసరం కాగా.. ఆల్‌రౌండర్ విక్కీ ఓస్త్వాల్ (25 నాటౌట్; 18 బంతుల్లో 4 ఫోర్లు) మూడు బౌండరీలు బాది జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

బుమ్రా మాత్రమే కాదు..

భారత బౌలర్లందరూ ప్రమాదమే: కివీస్ కెప్టెన్

న్యూజిలాండ్, భారత్ మధ్య గురువారం నుంచి రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. అయితే టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం తమకు సవాలుతో కూడుకున్నదని కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ వెల్లడించాడు. బుమ్రా మాత్రమే కాదని భారత బౌలర్లందరూ ప్రమాదకారులే అని తెలిపాడు. గురువారం ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ముందు లాథమ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు'బుమ్రా తన ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్‌తో పాటు బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల సామర్థ్యంతో ప్రపంచవ్యాప్తంగా బ్యాటర్లను ఇబ్బంది పెడుతున్నాడు. ముఖ్యంగా సీమర్లకు అనుకూలించే న్యూజిలాండ్ పిచ్‌లపై అతడిని ఎదుర్కోవడం సవాలుతో కూడుకున్న పని. అతడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. అయితే బుమ్రాతో పాటు భారత జట్టులోని ఇతర బౌలర్లను కూడా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నాం' అని లాథమ్ పేర్కొన్నాడు.

ముగ్గురు పేసర్లతో బరిలోకి

భారత్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌లో ముగ్గురు ప్రధాన పేసర్లు, ఒక బౌలింగ్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనున్నట్లు లాథమ్ వెల్లడించాడు. మ్యాట్ హెన్రీ,



జేమీసన్, జాకబ్ డఫీ పేస్ బాధ్యతలు చేపట్టనుండగా.. నాథన్ స్మిత్ అదనపు బౌలింగ్ ఆప్షన్‌గా అందుబాటులో ఉండనున్నాడు. భారత్‌తో ఇటీవల జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా కంకషన్‌కు గురైన మ్యాట్ హెన్రీ కోలుకుని టెస్టులకు సిద్ధమవడం న్యూజిలాండ్‌కు ఊరటనిచ్చే అంశం. భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో హెన్రీ ఆరు వికెట్లతో చెలరేగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో ఈ సిరీస్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రస్తుత సైకిల్‌లో ఆరు టెస్టులు ఆడిన న్యూజిలాండ్ నాలుగు విజయాలు, ఒక ఓటమితో అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారత్ నాలుగో స్థానంలో ఉంది. వచ్చే ఏడాది జరిగే ఫైనల్‌కు చేరాలంటే టీమిండియాకు ఈ సిరీస్ కీలకం కానుంది

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

గజ్జరంలో కాకర్ల వెంకట అచ్యుత ప్రచారం

వంశీ నాయకత్వం వర్ధిల్లాలంటూ జన నినాదాలు





తాళ్లపూడి, నవంబర్18 సత్యదీపిక ఉదయం:– తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో కాకర్ల వంశీ నాయకత్వంలో ఆమె సతీమణి వెంకట అచ్యుత ప్రెసిడెంట్ గా పోటీ చేయుచున్న కారణంగా వందల మంది మహిళలతో పెద్దలు, నాయకులు సహకారంతో ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీహరి, బాబ్జి, ఓలేటి రాము, నాగరాజు, మరింతమంది అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య ప్రచారం హోరుగా సాగింది.

బిళ్లకుర్రు తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ప్రజలు కూటమి వైపే ఉంటారని, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ద్వారా మరింత అభివృద్ధి సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు. బిళ్ళకుర్రులో బుధవారం భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బండారు వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి పసుపు కండువాలు కప్పారు. గ్రామం నుంచి మద్దుల బాలకృష్ణ, మద్దుల రత్న కుమారి, గిడ్డి అర్జున్న, వల్లూరి శ్రీను, బీర చిన్నబాబు, నేరేడిమెల్లి గోవింద్, గొల్లపల్లి శ్రీను, యడ్ల సునీల్, కోరం పృథ్వి రాజు, గొల్లపల్లి చంద్రశేఖర్, గొల్లపల్లి బాబులు, బీర రామారావు, గిడ్డి సత్యనారాయణ, బీర రమేష్, యాళ్ళ శివాజి, వెలగల మణికంఠ మొదలైన వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన డిడిఓ సురేష్ కుమార్



ఆత్రేయపురం, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – ఆత్రేయపురం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన వివిధ నామినేషన్ కేంద్రాలను కొత్తపేట డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కె. సురేష్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది, ఎన్నికల విధులకు నియమించబడిన అధికారులు మరియు సిబ్బంది విధుల నిర్వహణ, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. అలాగే, నామినేషన్లు సమర్పించడానికి వచ్చే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, నామినేషన్ పత్రాలను ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో ఎంపిడిఓ పి.వి. ఆర్.కె.రాజు, తహసిల్దార్ ఆర్.డి.రామచంద్ర మూర్తి, మండల పరిషత్ పరిపాలనాధికారి, వి.రామ స్వరూప్ ఉన్నారు.

కొత్తపేట డిగ్రీ కాలేజీ విద్యార్థికి టైక్వాండ్ పోటీల్లో సిల్వర్ మెడల్

కొత్తపేట, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – కొత్తపేట వి.కె.వి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి పి.వి.వి.ఎల్. లక్ష్మీ నారాయణ తైక్వాండో క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాల మరియు విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక పోటీల్లో భాగంగా ఈనెల17వ తేదీన అన్నవరం లోని ఎస్.వి.వి.ఎస్. డిగ్రీ కళాశాలలో తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 58 కేజీల విభాగంలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. లక్ష్మీ నారాయణ ప్రస్తుతం కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ జువాలజీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. పెద్ది రాజు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కనక రాజు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు లక్ష్మీ నారాయణను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

మహిషాసుర దుందుభి

రాముడు తాను వాలిని చంపగలనని సుగ్రీవునకు నమ్మకం కల్గించడానికి వాలి ఎప్పుడో చంపి ఋష్యమూక పర్వతంపై పడవేసిన మహిషాసుర దుందుభి –యొక్క కళేబరాన్ని రాముడు తన పాద అంగుష్ఠముతో ఎగురదన్నేడు. వాలి చేతులతో ఊగిస –లాడించిన ఏడు తాటిచెట్లను (సప్తతాళ ములను) ఒక్క బాణంతో రాముడు నేలమీద పడవేసినాడు. అప్పుడు సుగ్రీవుడు రామునకు వాలిని చంపగల శక్తి కలదని నమ్మాడు. "ఋష్యమూక" అనగా ఋషులకు సంబంధమైన, పర్వతమనగా నిశ్చలస్థితి, కదలని స్థితి. ఆ పర్వతంపై మతంగాశ్రమం అనగా సనాతన వేద ధర్మస్థితి. ఆ ఆశ్రమం లోకి వాలి ప్రవేశించలేడు. వాలి అనగా మాయ. కావున సనాతన వేద ధర్మస్థితి కల్గిన చోటకు మాయ ప్రవేశించలేదు. మహిషాసురుడనగా మాయా పరివారంలోని మనోవృత్తి. వాలి అనగా మాయ కావున ఆ మాయా ప్రవృత్తి యొక్క వృత్తిని ఋష్యశృంగంపైకి పడవేశాడు. వాలి అనగా సనాతన వేదస్థితి వలన నిశ్చలస్థితిలో యున్న మనసులోనికి మాయ ప్రవేశించాలనుకోవడం. కానీ నిశ్చలస్థితి లోనికి మాయ ప్రవేశించలేదు. ఆ పర్వతంపైకి వాలి అడుగిడితే తల బ్రద్దలై చస్తాడని మతంగముని శాపం ఇచ్చాడనగా ఇదే అంతరార్థం. అందువలన సుగ్రీవుడు, ఆంజనేయుడు ఆ పర్వతంపై నివశిస్తున్నారు. అనగా సనాతన వేదధర్మస్థితిలో ఇద్దరూ యున్నారని అర్థం. ఋష్యం అంటే ఋషి సంబంధమైనది. అనగా భగవద్ధ్యానం లేక తపస్సు అని అర్థం. మూకం అనగా మూగస్థితి. అనగా మౌనం. అనగా భావనిశ్చలత గల వాడు మతంగుడు. సర్వసమ్మతమైన సనాతన వేద జ్ఞానమును పొందువాడని అర్థం. సుగ్రీవుడు అనగా విశుద్ధ తత్త్వం. ఆంజనేయుడు అనగా భగవదన్వేషణా బుద్ధి.

సప్తతాళ భంజనం అనగా శరీరంలోని సప్తధాతువులు. సప్తధాతువులు కల శరీరం మాయావశంగానే ఉంటుంది. వాలి (మాయ) ఏడు చెట్లను ఊగిసలాడించడనగా శరీరం మాయా వశమై యుంటుంది అని అర్థం. అష్టమ అంశయైన భగవదాంశ మాయకు లోబడదు. కావున రాముడు ఏడు చెట్లను ఒకే బాణంతో నరికి పడగొట్టాడనే దాని కర్థం. దేవకీ వసుదేవులకు పుట్టిన ఏడుగుర్ని చంపిన తర్వాత అష్టమగర్భంలో శ్రీకృష్ణభగవానుడు అవతరించేడు అనగా అంతరార్థం సప్తధాతువులకు అతీతమై అష్టమాంశగా భగవచైతన్యం వుంటుంది అని అర్థం. మహిషాసురుడైన దుందుభిని వాలి చంపడమంటే ఐహిక భోగవాంఛలను (మహిషాసురున్ని) మాయ (వాలి) తనతో కలిసి ఉండేటట్లుగా, తన ఇష్టం వచ్చినట్లు ఇతరులపై మాయను కమ్మేటట్లు చేయడము అని అర్థం. సుగ్రీవుడు వాలి భయంతో ఋష్యమూకం మీద మతంగాశ్రమంలో నివసిస్తున్నాడు అనగా వేద విజ్ఞానం వల్ల వచ్చిన విశుద్ధతత్త్వం తపస్సుతో గూడి నిశ్చలస్థితిలో యున్నది అని అర్థం. అందుకే వాలి సుగ్రీవున్ని ఋష్యమూకం మీదకు వెళ్ళి ఏమీ చేయలేదు అనగా మాయ. నిశ్చలస్థితిలో యున్న వానిని ఏమీ చేయలేదు అని అర్థం.

తార - రుమ :

తార వాలి భార్య. రుమ సుగ్రీవుని భార్య. వాలి సుగ్రీవుని పారద్రోలి అతని భార్య రుమను చేపట్టాడు. తర్వాత రాముని సాయంతో వాలిని చంపి సుగ్రీవుడు తన భార్యను మరియు వాలి భార్య అయిన తారను కూడా చేపట్టాడు. ఇందులో అంతరార్థం ఏమనగా వాలి 'అనగా మాయ. సుగ్రీవుడనగా విశుద్ధతత్త్వం. రెండింటికీ ఒక్కటే జన్మస్థానం అయినప్పటికీ ఒకటి యుంటే అక్కడ రెండవదానికి చోటు లేదు. అందుకే ఆ ఇద్దరికీ అంత బద్ధవైరం. మాయలో మునిగితే విశుద్ధతత్త్వం బయట పడదు. విశుద్ధతత్త్వంతో నిశ్చలస్థితిలో యుంటే మాయ దరిచేరదు. 'రుమ' అనగా ప్రకృతి సంపద. ప్రకృతి విశుద్ధతత్త్వంతో అంటే పరమాత్మ తత్త్వంతో నిత్యం సన్నిహితంగా యుంటుంది. అందుకే సుగ్రీవుని భార్య రుమ అయినది. ప్రకృతి సంపదను (రుమను) మాయ (వాలి) తాను అనుభవించడాన్ని వశపరచుకొంటుంది. కాని ప్రకృతి ఎప్పుడూ మాయకు పూర్తిగా వశం అవదు. అది విశుద్ధతత్వానికే వశం అవుతుంది. కావున అంతరార్థం ఏమనగా వాలి సుగ్రీవుని పారద్రోలి రుమను చేపట్టాడు అనగా ప్రకృతి సంపదను మాయ వశపరచుకోవాలనుకుంటుంది అని అర్థం. కానీ విశుద్ధతత్త్వం నిశ్చలస్థితి కల్గి పరమాత్మ తత్త్వంతో ప్రకృతిని వశపరచుకొంటుంది. అదే రాముని సాయంతో వాలిని చంపి రుమను సుగ్రీవుడు పొందడంలో అంతరార్థం. ఇదే విధంగా ప్రకృతి (సీత) ని రావణుడు (దశేంద్రియ ప్రాబల్యం) వశపరచుకోవాలని తీసుకువెళ్తాడు. కాని రాముడు (పరమాత్మ తత్త్వం) రావణుని సంహరించి సీతను తెచ్చుకున్నాడు. ఎపుడూ ప్రకృతి పరమాత్మనే కూడాలని చూస్తుంది. మనసు ఇంద్రియ ప్రాబల్యంతో జన్మపరంపరలను కొనితెచ్చుకుంటున్నా. శుద్ధమనస్సు విశు ద్ధతత్త్వం పొంది నిశ్చలతను సాధించి పరమాత్మతో లీనమైతే జన్మయుండదు. ఇదే అంతరార్థం. 'తార' అనగా తరించుట. జనన మరణ రహితమైన ముక్తిని పొందాలి అని ప్రతీ జీవి యొక్క మనస్సు తపిస్తుండుట ఒకానొక నిత్యమైన పవిత్రభావన. మాయావరణాన్ని విడువలేక దానితోనే కలిసియుంటూ తరించాలనే కోరిక మాత్రం ప్రతిజీవికీ యుంటుంది. కానీ మాయతో యున్నంత వరకూ తరించడాన్ని అవదు. మాయాశక్తికి వశపడిపోయి మాయనుండి బయట పడలేక దానితోనే యుంటుంది. కావున మాయను జయించిన వాలిని చంపిన తర్వాత తార (తరించాలనే కోర్కె) సుగ్రీవుణ్ణి (విశుద్ధ తత్త్వాన్ని) పొందింది అనే దాన్ని అంతరార్థం. వాలికి తారకు అంగదుడు కుమారునిగా జన్మించాడు. అనగా మాయతో కలిసియుండుట వలన తరించాలనే కోర్కెతో చేసే కొన్ని సాధనల వలన కొన్ని దైహికశక్తులు, అణిమాదిసిద్ధులు లభిస్తాయి. ఆ సిద్ధులే తారకు వాలికి పుట్టిన అంగదుడు. 'అంగ' అనగా శరీరాంగముల వలన, 'ద' అనగా పుట్టిన సిద్ధులు వలన కలిగిన శక్తి తరించాలనే కోర్కె (తార) వలన ముక్తి లభించకపోయినప్పటికీ మాయ (వాలి) వలన హితబోధ చేయడం వల్ల తన స్వస్వరూపం ఏమిటో తార తెలుసుకొని, సుగ్రీవుని చెంతకు అంగదునితో కూడా చేరింది. అనగా సాధుకునిలోని తరించాలనే చిరకాలవాంఛ మొదట్లో సరియైన మార్గంలో చరించ లేక అష్టాంగయోగసిద్ధుల వలలో చిక్కినా చివరకు జ్ఞానమార్గంలో ప్రవేశిస్తుంది అనేది జ్ఞానమార్గ రహస్యాన్ని తెల్పుతున్నదిగా తార, అంగద, సుగ్రీవుల సంగమముగా చెప్పుకోవాలి గానీ అన్నభార్యను తమ్ముడు, తమ్ముని భార్యను అన్న వశం చేసుకున్నారనే మాయా ఆలోచనలను చేయరాదు. అంతరార్థం తెలిసియుండాలనే ఇంత విపులంగా వ్రాయడమైనది. తార ముందుగా వాలి భార్యయై తర్వాత సుగ్రీవునకు భార్య అయినది. తరించాలనే వాంఛ సాధకునిలో యుంటే మొదట్లో చిక్కుల్లో పడి సరియైన మార్గ నిర్దేశం లేక మాయా ప్రపంచంలో మునిగినా, చివరకు విశుద్ధతత్త్వంతో నిశ్చల స్థితిని సాధించి పరమాత్మ సంగమముతో తరిస్తారనేది ఈ కథాసారాంశ అంతరార్థం. (ఇంకా ఉంది)

రచన :
పరిపూర్ణబోధాచార్య
గుర్రాల మోహనరావు ఆర్యులు
అధ్యక్షులు, శ్రీ భీంపల్లి గడ్డయ్యార్య
కేంద్ర భక్తసమాజం
విశాఖపట్టణం, సెల్ : 9848482843



సొంత ఇలాకాలో వైసీపీ ఆత్మరక్షణ! కూటమి వ్యూహంలో నడవపల్లి రాజకీయం!



కాట్రేనికోన, నవంబర్ 18 (సత్య దీపిక ఉదయంవిలేకరి): మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ స్వగ్రామమైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం నడవపల్లిలో పంచాయతీ ఎన్నికల రాజకీయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసుకునేందుకు కూటమి తరపున ఒక అభ్యర్థి ముందుకు వచ్చి గ్రామాభివృద్ధికి రూ. 5 లక్షలు ఇస్తానని ప్రతిపాదించగా, వైఎస్సార్‌సీపీ నామినేషన్లు వేయకుండా ఒప్పిస్తేనే ఏకగ్రీవం చేస్తామని కూటమి నేతలు షరతు విధించడంతో, ఆ హామీని నమ్మిన సదరు అభ్యర్థి వైసీపీ నేతల మద్దతు కూడగట్టారు. అయితే తీరా నామినేషన్ల వేళ కూటమి నుంచే మరో ముగ్గురు అభ్యర్థులు బరిలోకి దిగి నామినేషన్లు వేయడంతో కథ అడ్డం తిరిగి, సొంత పార్టీలోనే కుంపటి రాజుకోవడంతో ఆ అభ్యర్థి తీవ్ర అయోమయంలో పడ్డారు. మరోవైపు, మాజీ మంత్రి స్వగ్రామంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండి కూడా కనీసం సర్పంచ్ అభ్యర్థిని గానీ, వార్డు మెంబర్లను గానీ నిలబెట్టలేకపోవడం పార్టీని అపహాస్యం పాలు చేయడమేనని గ్రామ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారం ఉన్నప్పుడే నాయకులు చక్రం తిప్పుతారని, అధికారం కోల్పోగానే అధికార పార్టీకి అమ్ముడుపోయి పోటీ నుంచి తప్పుకున్నారని కింది స్థాయి కార్యకర్తలే బాహాటంగా అసహనం వ్యక్తం చేస్తుండటంతో నడవపల్లి వైసీపీ కూటమి వలలో చిక్కుకుందనే చర్చ జోరుగా సాగుతోంది

గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు: అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్:18 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – అనకాపల్లి జిల్లాలో నేటి నుండి రెండవ విడత గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 8 మండలాల్లో జరుగుతున్న ఈ రెండవ విడత ఎన్నికల భద్రతా ఏర్పాట్ల వివరాలను ఎస్పీ వెల్లడించారు: మొత్తం మండలాలు: 8 గ్రామ పంచాయతీలు: 213 (వార్డు మెంబర్లు: 2,072) పోలింగ్ లొకేషన్లు: 452 (పోలింగ్ స్టేషన్లు: 2,092)సమస్యాత్మక ప్రాంతాలు: అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్) కేంద్రాలు – 104, సమస్యాత్మక (సెన్సిటివ్) కేంద్రాలు – 123 ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు మరియు ప్రజలకు జారీ చేసిన కీలక ఆదేశాలుఅధికారుల నిరంతర పర్యవేక్షణ: నేటి నుండి రెండవ విడత నామినేషన్లు జరుగుతున్న మొత్తం 8 మండలాలలోని నామినేషన్ కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధనను (100-మీ.లైన్) కఠినంగా అమలు చేయాలి. అనుమతి లేని వ్యక్తులను ఆ పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. గుంపులు గుమికూడటంపై నిషేధం: నామినేషన్ కేంద్రాల సమీపంలో ప్రజలు గుంపులుగా గుమికూడటం, ఊరేగింపులు నిర్వహించడం వంటి వాటికి అనుమతి లేదు. ట్రాఫిక్‌కు లేదా సాధారణ ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గానీ, శాంతిభద్రతల సమస్యలు గానీ తలెత్తకుండా పోలీసులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ): రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

కొత్తపేట గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు



కొత్తపేట, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) – కొత్తపేట ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన వ్యాసరచన పోటీలకు కొత్తపేట పట్టణం లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథ పాలకురాలు కుంచే సునీత, ఉపాధ్యాయులు సుధాకర్, అనూష, శీలం సుబ్బారావు, జి. రంగారావు,కె. శ్రీనివాసరావు,చోడప నీడి శ్రీను,పి. సత్యనారాయణ, తాతారావు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణపై సమగ్ర విచారణ చేపట్టాలి

- మొగళ్లమూరు నామినేషన్ కేంద్రం వ్యవహారంపై ఆర్డీవోకు వైసీపీ నేతల ఫిర్యాదు...



అమలాపురం, నవంబర్18 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) : అల్లవరం మండలం మొగళ్లమూరు గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రంలో గడువు ముగిసినప్పటికీ నామినేషన్లు స్వీకరించిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ ఎంపీ చింతా అనురాధ, వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ అమలాపురం ఆర్డీవో సరళాదేవికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నామినేషన్ల స్వీకరణలో జరిగిన పరిణామాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెస్ట్ రూమ్ ఏదీ.. ఫర్నిచర్ ఎక్కడికి పోయింది? లక్షల విలువైన సామగ్రి మాయంపై అధికారుల తీవ్ర నిర్లక్ష్యం!

- డస్ట్‌బిన్లకు నిలయంగా మారిన అధికారుల విశ్రాంతి గది!

- కొత్త పాలకవర్గంలోనైనా వినియోగంలోకి తీసుకురావాలని ప్రజల వేడుకోలు!



కాట్రేనికోన, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం విలేకరి) : ప్రజా ధనంతో సమకూర్చిన ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం, బాధ్యతారాహిత్యం కారణంగా లక్షలాది రూపాయల విలువైన సామగ్రి మాయమవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలోని అధికారుల 'రెస్ట్ రూమ్' దుస్థితి ఇందుకు నిలువెత్తు



నిదర్శనంగా నిలుస్తోంది. కనీసం కొత్త పాలకవర్గంలోనైనా ఈ రెస్ట్ రూమ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కాట్రేనికోన మండల ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

ఆపద కాలంలో ఆసరాగా ఏర్పాటు చేసిన గది!

కాట్రేనికోన మండలం సముద్ర తీర ప్రాంత మండలం కావడంతో ఏటా తుఫాన్లు, భారీ వర్షాలు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు పొంచి ఉంటాయి. గతంలో ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా కలెక్టర్ స్థాయి నుంచి ప్రత్యేక అధికారుల వరకు కాట్రేనికోన మండలంలోనే మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షించేవారు. ఆ సమయంలో అధికారులు విశ్రాంతి తీసుకోవడానికి, రాత్రి వేళల్లో అత్యవసర సమీక్షలు నిర్వహించుకోవడానికి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రెస్ట్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇందుకోసం మండల పరిషత్ నిధుల నుంచి లక్షలాది రూపాయలు వెచ్చించి, ఖరీదైన ఫర్నిచర్‌ను కొనుగోలు చేసినట్లు అప్పట్లో పనిచేసిన ఉద్యోగులు, స్థానికులు గుర్తుచేస్తున్నారు.

నేడు డస్ట్‌బిన్ల గోడౌన్‌గా మార్పు!

అప్పట్లో అధికారులతో కళకళలాడిన ఆ విశ్రాంతి గది, నేడు అధికారుల నిర్లక్ష్యానికి బలైంది. గదిలో ఉండాల్సిన విలువైన ఫర్నిచర్ పూర్తిగా మాయమైపోయింది. ప్రస్తుతం ఆ గది తలుపులు తెరిచి చూస్తే ఖరీదైన సామగ్రి స్థానంలో కేవలం పది డస్ట్‌బిన్లు, కొన్ని పాత పుస్తకాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. కార్యాలయంలోని సామగ్రి భద్రతను పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, వారి నిర్లక్ష్యం కారణంగానే ఫర్నిచర్ పక్కదారి పట్టిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు!

ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన ఆ ఫర్నిచర్ గాలిలో కలిసి పోయిందా? లేక ఎవరైనా తమ సొంత అవసరాలకు తరలించుకుపోయారా? అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. కార్యాలయ రికార్డులలో (స్టాక్ రిజిస్టర్) ఈ ఫర్నిచర్ వివరాలు నమోదై ఉన్నాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న అధికారులు కనీస పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ప్రజాధనం ఇలా వృథా అవుతోందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ప్రధాన డిమాండ్లు ఇవే! సమగ్ర విచారణ, రికవరీ!

ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పాత స్టాక్ రికార్డులను తనిఖీ చేయాలి. మాయమైన ఫర్నిచర్ ఎవరి ఆధీనంలో ఉందో గుర్తించి, రికవరీ చేయడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. గది పునరుద్ధరణ ! శిథిలావస్థకు చేరుతున్న రెస్ట్ రూమ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

కొత్త పాలకవర్గంపై ఆశలు!

నేడు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గంలోనైనా ఈ రెస్ట్ రూమ్‌ను పూర్తిస్థాయి వసతులతో వినియోగంలోకి తీసుకురావాలని కాట్రేనికోన మండల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. తద్వారా విపత్తుల సమయంలో మండలానికి వచ్చే అధికారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పెన్షన్ ఆశ చూపి వృద్ధుల బంగారం చోరీ

8 కేసుల్లో నిందితుడి అరెస్ట్.. రూ.20 లక్షల సొత్తు స్వాధీనం..



అమలాపురం, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం విలేకరి) : ప్రభుత్వ పెన్షన్ పెంచి ఇప్పిస్తానని నమ్మిస్తూ ఒంటరిగా ఉండే వృద్ధ మహిళల బంగారు ఆభరణాలను చోరీ చేస్తున్న యువకుడిని అమలాపురం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అంబాజీపేట మండలం ఇరుసుమండ కొత్తపాలెంకు చెందిన కొప్పిశెట్టి పవన్ కుమార్ (26)ను ఈ నెల 16న సావరం బైపాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పంచాయతీ సిబ్బంది నంటూ వృద్ధ మహిళల వద్దకు వెళ్లి, పెన్షన్ కోసం ఫొటో తీసే సమయంలో బంగారు ఆభరణాలు తొలగించాలని చెప్పి, వారి దృష్టి మరల్చి వాటితో పరారయ్యేవాడని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడిం చారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడి ఈ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుడి నుంచి 8 కేసులకు సంబంధించి 163.84 గ్రాముల బంగారం, రూ.25,500 నగదు, చోరీలకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వీటి మొత్తం విలువ సుమారు రూ.20 లక్షలుగా పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన అమలాపురం డీఎస్పీ ప్రసాద్, టౌన్ సీఐ వీరబాబు, సీసీఎస్ సీఐ కొండయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. జిల్లాలో గత ఆరు నెలల్లో వివిధ కేసుల్లో రూ.1.31 కోట్ల విలువైన సొత్తును రికవరీ చేసినట్లు ఎస్పీ వివరించారు.

ఉప్పలగుప్తంలో ఎన్నికల నామినేషన్ సందర్భంగా అభ్యర్థిపై దాడి - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

అమలాపురం, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం విలేకరి) : డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నామినేషన్ పత్రాలను బలవంతంగా చించివేసి, అభ్యర్థిపై భౌతిక దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన అభ్యర్థి కుటుంబ సభ్యులు ప్రస్తుతం అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి బాధితుడికి న్యాయం చేయాలని, తిరిగి నామినేషన్ వేసిందుకు అనుమతించాలని,నామినేషన్ దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాత్రి 10:45 గంటలకు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. నామినేషన్ ప్రక్రియలో దౌర్జన్యాలకు తావులేకుండా బాధితుడికి న్యాయం చేయాలని, స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో వి.సి.కె. పార్టీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొంతు రమణ, వాకపల్లి హరీష్, ధోనిపాటి వెంకట్, మెండి దేవిడ్ అంబేద్కర్ పాల్గొన్నారు.

చిన్న శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న ఎంపీ హరీష్ బాలయోగి

త్వరలోనే ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులోకి వస్తానని వెల్లడి..



అమలాపురం, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం విలేకరి) : వీపుపై చిన్న శస్త్రచికిత్స చేయించుకోవడంతో గత వారం రోజులుగా ప్రజలకు అందుబాటులో ఉండలేకపోయానని అమలాపురం ఎంపీ జీఎం హరీష్ బాలయోగి తెలిపారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నానని, త్వరలోనే యథావిధిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులోకి వస్తానని వెల్లడించారు. తనకు మెరుగైన వైద్య సేవలు అందించి, త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శాంతారావు, వైద్య సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు, అభిమానులు చూపిస్తున్న ఆదరాభిమానాలే తనకు కొండంత బలమని ఎంపీ పేర్కొన్నారు.

కిమ్స్‌లో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభం

వైద్యుల సూచనల మేరకే యాంటీబయాటిక్స్ వాడాలి : డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య



అమలాపురం, నవంబర్ 18 (సత్యదీపిక ఉదయం విలేకరి) : కిమ్స్ వైద్య కళాశాలలో నవంబర్ 18 నుంచి 24 వరకు యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహనా వారోత్సవాలు ప్రారంభ మయ్యాయి. డీన్ డాక్టర్ ఆనంద్ ఆచార్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని, వాటి దుర్వినియోగం వల్ల ఔషధ నిరోధకత పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులకు పోస్టర్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. పద్మజ, డాక్టర్ డెబోరా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు, ఎండీ కె. రవి వర్మ అభినందించారు.







జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి

అత్యధిక ప్రాధాన్యత!

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ , సత్యదీపిక ఉదయం :

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు.ఎంసీఆర్ హెచ్ఆర్డీలో



ముఖ్యమంత్రితో బుధవారం షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ భేటీ అయింది. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు.శాసనసభ స్పీకర్‌గా, మంత్రులుగా దళితులకు రాజకీయంగా సముచిత అవకాశం కల్పించామన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు వివిధ కార్పొరేషన్లలో అనేక అవకాశాలు కల్పించిన విషయాలను ప్రస్తావించారు. వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా దళితుడికి అవకాశం కల్పించామని, ఉస్మానియాతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐఐటీలలో ఎస్సీ, ఎస్టీలకు వీసీలుగా



అవకాశాలు ఇచ్చామని వివరించారు.అర్హత, అవకాశం ఉన్న ప్రతి చోట ఎస్సీ, ఎస్టీలకు స్థానం కల్పించామని గుర్తుచేశారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలోనూ వారినే ప్రాధాన్యతగా తీసుకున్నామని వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధులకు సంబంధించి 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు.వర్గీకరణ అమలు చేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రిని కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు రవి, తాపీర్ గావ్ , హరీశ్ చంద్ర మీనా, అనిల్ ఫిరోజియా, అరుణ్ కుమార్ , దగ్గుమల్ల ప్రసాద రావుతో పాటు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో

ఆర్థిక భరోసా

- ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు.

⇨ 8

ఓటరు జాబితాలో పేరు లేని వారికి

మరో అవకాశం

- ఏఎస్డీడీ ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి- డిసెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురణ- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని ఏఎస్డీడీ ఓటర్లకు తిరిగి పేరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏఎస్డీడీ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ నవంబర్ 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు, డిసెంబర్ 10లోగా ఫారాల పరిశీలన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించగా, తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నట్లు వెల్లడించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేని వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బూత్ స్థాయి అధికారిని (దీూూ) సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో

ఎలాంటి లోపాలు ఉండకూడదు

- అర్హులందరికీ విబి-జి రామ్ జీ పథకం కింద 125 రోజుల పని కల్పించాలి

- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, నామినీ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు



జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, విబి-జి రామ్ జీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేయాలని, నామినీ మైనర్ అయిన పక్షంలో అపాయింటీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. శిబిరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

మిగితా.11

యువతలోని ప్రతిభకు

యువజన ఉత్సవాలు చక్కని వేదిక

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఆదిలాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలి

- జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఆదిలాబాద్ యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు



ఎంతగానో దోహదపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి



యువజన ఉత్సవాలను ఎంపీ గోడం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ యువత పోటీతత్వాన్ని అలవర్చుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, నృత్యాలకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని, పురాతన దేవాలయాల్లోని శిల్పకళలోనూ మన పూర్వీకుల కళా వైభవం, నృత్యరీతులు ప్రతిబింబిస్తాయని వివరించారు. గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.పోటీల్లో పాల్గొనేటప్పుడు అందుబాటులో ఉన్న సమయాన్ని

8లో

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- మంచిర్యాల జిల్లాలో సుమారు 35 వేల మంది విద్యార్థులకు అల్పాహారం

- చెన్నూర్ నియోజకవర్గంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు అల్పాహారం

- ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

- విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తున్నాం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండలంలో గల మోడల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, కోటపల్లి మండల తహసీల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా చదువుకోవడంతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుండగా, మంచిర్యాల జిల్లాలో సుమారు 35 వేల మంది విద్యార్థులకు, చెన్నూర్ నియోజకవర్గంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎవరూ ఆకలితో పాఠశాలకు రాకూడదనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. తాను 2009 నుంచి 2014 వరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో 109 మోడల్ పాఠశాలలు మంజూరయ్యాయని గుర్తుచేశారు. కోటపల్లి మోడల్ స్కూల్‌లో 301 మంది బాలురు, 237 మంది బాలికలు విద్యనభ్యసిస్తుండటం సంతోషంగా ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు.

మిగితా 8లో

భూముల రీ సర్వే వివాదరహితంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం : భూముల రీసర్వే నిర్వహణలో ఎటువంటి వివాదాలకు తావు ఉండకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం నిర్మల్ అర్బన్ మండలం విశ్వనాథ్ పేట్ సమీపంలో కొనసాగుతున్న



భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు.రీ సర్వే ప్రక్రియ పై అధికారులకు పలు సూచనలు చేశారు. రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి గడువులోగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే చేపట్టిన వెంటనే సంబంధిత భూముల యజమానులకు వివరాలు అందించాలన్నారు.రీ సర్వే వివరాలన్నింటినీ క్షుణ్ణంగా నమోదు చేయాలని తెలిపారు. రికార్డుల నమోదులో తప్పులు ఉండకూడదని వెల్లడించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ రాజు,సర్వే అధికారులు,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి వ్యాసరచన,

క్విజ్ పోటీలు

- విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు

అదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :

విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ పోటీలను పకడ్బందీగా నిర్వహించామని, ఇందులో భాగంగా తొలుత జిల్లాలోని 90 పాఠశాలలు, 17 కళాశాలల్లో నవంబరు 2 నుంచి 7వ తేదీ వరకు ప్రాథమిక స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని వివరించారు. నవంబరు 10 నుంచి 13 వరకు నియోజకవర్గ స్థాయిలో పోటీలు జరిగాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు చెందిన 61 మంది విద్యార్థులకు నేడు జిల్లా స్థాయి పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల పర్యవేక్షణ అధికారిణి నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్లు మధుసూదన్, సూరజ్, ఇస్తారి, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- మంచిర్యాల జిల్లాలో సుమారు 35 వేల మంది విద్యార్థులకు అల్పాహారం- చెన్నూర్ నియోజకవర్గంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు అల్పాహారం- ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి- లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యం- విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తున్నాం - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మొదటి పేజీ తరువాయి...

తాము భవిష్యత్తులో డాక్టర్లు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కావాలనే సంకల్పంతో చదువుకోవాలని, లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, మంచి నడవడిక అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం పాఠశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నప్పటికీ, సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుతో ఇకపై 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు 100 శాతం డిస్టింక్షన్ ఫలితాలు సాధిస్తే పాఠశాలకు ప్రత్యేక బహుమతి అందజేస్తానని తెలిపారు. మోడల్ స్కూల్‌లో సుమారు 500 మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భోజనశాల నిర్మాణానికి 40 లక్షల రూపాయలు అవసరమని, ఇందులో 20 లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ ద్వారా, మరో 20 లక్షల రూపాయలు డిఎంఎఫ్‌టి నిధుల నుండి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే డిగ్రీ కళాశాలకు 2 కోట్ల రూపాయలు, ఇంటర్మీడియట్ కళాశాలకు 1.50 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కోటపల్లిలో సుమారు 90 లక్షల రూపాయలతో ఎస్.సి. వసతి గృహ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల వసతి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనపు వసతి గృహ సీట్ల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వివిధ నైపుణ్యాలను అభ్యసించాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4 వేల కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలల నుండి వచ్చే అవసరాల ప్రతిపాదనలను



పరిశీలించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, అవసరమైన మరమ్మతులు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో ఎలాంటి అదనపు వసతులు అవసరమైనా పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని, ఒకేసారి అన్ని అవసరాలను తెలియజేయడం ద్వారా పనులు పునరావృతం కాకుండా సమగ్రంగా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సూచించారు. అవసరమైన చోట బోర్‌వెల్స్, మరమ్మతులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపు వంటి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం ఇప్పటికే సగటున 75 శాతానికి పైగా ఉండగా, కొన్ని సందర్భాలలో 80 శాతానికి చేరుతుందని తెలిపారు. ఈ పథకాలతో రానున్న రోజులలో హాజరు శాతం, విద్యా ఫలితాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి ప్రవర్తన, సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి, ఆహార నాణ్యత, మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ గదిని ప్రారంభించారు. చెన్నూర్ మండలం కన్నేపల్లి నుండి సంకారం వరకు 90 లక్షల రూపాయల ఎం.ఆర్.ఆర్. 2024-25 నిధులతో పునరుద్ధరించిన బి.టి. రహదారిని ప్రారంభించారు. సంకారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు బెంచీలను అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన



వసతులను సమకూర్చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభకు యువజన ఉత్సవాలు చక్కని వేదిక

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఆదిలాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలి
- జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా



మొదటి పేజీ తరువాయి...

పోటీల్లో పాల్గొనేటప్పుడు అందుబాటులో ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని తమలోని ప్రతిభను సంపూర్ణంగా ప్రదర్శించాలని సూచించారు. 1998లో ఆదిలాబాద్‌లో జాతీయ స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుత ఉత్సవాల్లో పాల్గొంటున్న యువతీయువకులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు విజేతలుగా నిలిచి అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంతోపాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీధి నాటకాలు, జానపద గీతాలు, నృత్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. బాలికలు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, బాలురు సైతం అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి స్టెప్ ద్వారా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం యువతీయువకులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీఈఓ స్టెప్ సతీష్, పోటీల న్యాయ నిర్ణేతలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భరోసా

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ అందించాలి- నమోదు ప్రక్రియలో అర్హులెవరూ మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి- జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో నమోదు శిబిరాలకు ఏర్పాట్లు పూర్తి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా పథకం ప్రయోజనానికి దూరం కాకుండా సమగ్ర కార్యాచరణతో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వారు ఉంటే ఎవరిని ఎంపిక చేసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులందరికీ పథకం ప్రయోజనం అందించాలని, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు రేషన్ కార్డుల్లో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని తెలిపారు. ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అవసరమైన సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. పథకం అమలుపై ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానంపై (ఎస్ఓపీ) శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎంపీడీవోలు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, అన్ని గ్రామాల్లో శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను కూడా శిబిరాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హ కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ మంద మకరంద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ
జీవిత భీమాతో ఆర్థిక భరోసా

- ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మొదటి పేజీ తరువాయి...

కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2 గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి...జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామాన్ని తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఉపసర్పంచ్ లతో కలిసి సందర్శించి రీసర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు రీసర్వే ప్రక్రియకు సహకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలిపారు. పనుల నిర్వహణకు సంబంధించి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో తహసిల్దార్‌తో కలిసి హాజరయ్యారు. గ్రామసభలో రీసర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించి, రైతుల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే ప్రక్రియ, కోర్టు కేసులు, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 76, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి ఫైళ్లు, మీ– సేవ ద్వారా జారీ చేయవలసిన సర్టిఫికెట్ల పెండింగ్పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతగా పాలాభిషేకం

ఖానాపూర్, నవంబర్ 18,సత్య దీపిక ఉదయం :

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న చేయూత పెన్షన్లతో నిరుపేదలు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సందర్భంగా లబ్ధిదారుల ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి, పేదల పక్షాన నిలుస్తూ అండగా ఉంటున్న నాయకులకు లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ రాజుర సత్యం, నిమ్మల రమేష్, సాజిదా ఖురేషి, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గొర్రె గంగాధర్, నాయకులు ద్యావతి రాజేశ్వర్, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ షాకత్ పాషా, మదిరే సత్యనారాయణ, లావుడ్య లాలు, దాసరి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు నాణ్యతలో మూడో స్థానం -జిఎం ఎం శ్రీరమేష్

తాండూరు,నవంబర్ 18, సత్యదిపిక ఉదయం :

సింగరేణి ఆధికారులు, ఉద్యోగుల కృషి కారణంగా బెల్లంపల్లి ఏరియా మరో మైలురాయిని అధిగమించిందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీరమేష్ అన్నారు. సింగరేణి సంస్థ 2025--26 సంవత్సరానికి సంబంధించి ఓవరాల్ గ్రేడ్ సంతృప్తి విభాగంలో బెల్లంపల్లి ఏరియా మూడో



స్థానాన్ని సాధించడం పట్ల ఆయన ఉద్యోగులను అభినందించారు.బుధవారం ఆర్జి -1 ఏరియాలో జరిగిన 2026 క్వాలిటీ అస్యూరెన్స్ (నాణ్యత భరోసా) వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్ (పిడపి) కె. వెంకటేశ్వర్లు, కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) ఏ. రవికుమార్‌లు ఏరియా అధికారులకు జ్ఞాపికను అందజేశారు.బెల్లంపల్లి ఏరియా అధికారులు, ఉద్యోగులను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలను నిరంతరం కొనసాగించడంలో ఏరియా ఉద్యోగులు చూపిన నిబద్ధత, అంకితభావం, సమిష్టి కృషిని కొనియాడారు.ఈ ఘనత సాధించిన బెల్లంపల్లి ఏరియా అధికారులకు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖైరిగుర ఓసి పిఓ మచ్చగిరి నరేందర్, సి హెచ్ పి హెచ్ ఓడి కోటయ్య, ఏరియా క్వాలిటీ అధికారి రాజేష్ లు పాల్గొన్నారు.

ఆర్కే-7 గని పై

బొగ్గు నాణ్యత వారోత్సవాలు

శ్రీరాంపూర్ ,,నవంబర్ 18, సత్యదిపిక ఉదయం :

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గని పై బుధవారం బొగ్గు నాణ్యత వారోత్సవాలు--2026 సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన ఉద్యోగులకు ఆర్కే-7 ఇంక్లైన్ గని మేనేజర్ తిరుపతి చేతుల మీదుగా ఉద్యోగులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం గని మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ నాణ్యతమైన బొగ్గు ప్రమాణాలను పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని, ప్రపంచవ్యాప్తంగా బొగ్గు డిమాండ్ అధికంగా ఉందని గనిలలో



తీసే జీ-9 బొగ్గు గ్రేడు ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలుదారులకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రేడ్ నాణ్యత మనం అందించకపోతే రాబోయే రోజుల్లో లాభాలు కూడా తగ్గుతాయని తెలియజేశారు. బొగ్గు నాణ్యతతో పాటు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధిస్తూ గని యొక్క వార్షిక లక్ష్యాన్ని చేరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గని క్వాలిటీ ఇంచార్జ్ జగదీష్, అండర్ మేనేజర్లు వెంకటరామ్, రవితేజ, శశాంక్ సాయి, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, ఏఐటియూసీ ఫిట్ సెక్రెటరీ సారయ్య, సంక్షేమ అధికారి శాంతన్, ఇంజనీర్లు రమేష్, సుధీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి



- అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు.. నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి - రైల్వే, జాతీయ రహదారులు, విద్య, మహిళా శిశు సంక్షేమం, ఉపాధి హామీ, పీఎం జన్‌మన్ పథకాలపై సమీక్ష - దిశ సమావేశంలో అధికారులకు ఎంపీ గోడం నగేష్ ఆదేశం

ఆదిలాబాద్ బ్యూరో,సత్యదీపిక ఉదయం :

ఆదిలాబాద్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసి, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నగేష్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, వివిధ శాఖల పనితీరు, పెండింగ్ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రత్యేకంగా రైల్వే శాఖ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రహదారుల విస్తరణ, విద్యా శాఖ, సమగ్ర శిక్షా అభియాన్, మహిళా శిశు సంక్షేమం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ఉపాధి హామీ పథకం, పీఎం జన్‌మన్, జన్‌ధన్ యోజన, గిరిజన సంక్షేమం, పోషకాహార పంపిణీ తదితర అంశాలపై శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల అమలు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా





క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, మహిళా శిశు సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలవుతున్న నిధులను సక్రమంగా వినియోగిస్తూ, చేపట్టిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఒక శాఖకు సంబంధించిన పని మరో శాఖతో ముడిపడి ఉన్నప్పుడు పరస్పర సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి శాఖ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల ప్రారంభం, పురోగతి తదితర వివరాలను తనకు ముందస్తుగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక పర్యటనలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రొటోకాల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రొటోకాల్ ఉల్లంఘనలను ఉపేక్షించేది లేదని, నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యా శాఖ పరిధిలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) నిర్వహణపై ఎంపీ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు నిధుల వినియోగం, కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థుల కోసం మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించాలని, భవిత కేంద్రాల ద్వారా డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు,ఇతర రంగాల్లోనూ సమాన అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పురోగతిని సమీక్షించారు. గ్రామీణ కూలీలకు నిరంతరం ఉపాధి కల్పిస్తూ, చేసిన పనులకు సంబంధించిన వేతనాలను ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎఫ్ఎంఎస్) ద్వారా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఉపాధి హామీ నిధులతో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రహదారులు తదితర మౌలిక సదుపాయాల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈజీఎస్, పీఎంకేవైసీ, ఐడబ్ల్యూఎంపీ,ఏబీఎం–జీఎన్ఆర్ఎల్ఎం, ఎన్ఆర్ఎల్ఎం,ఎన్ఎస్ఎల్ఎం తదితర కార్యక్రమాల అమలుపై ఎంపీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగ పడేలా చేపట్టాలన్నారు.రవాణా, రహదారులు, భవనాల శాఖతోపాటు జాతీయ రహదారుల పనులపై సమీక్ష సందర్భంగా సెంట్రల్ రోడ్ ఫండ్ (సీఆర్ఎఫ్) నిధులతో కాప్రి నుంచి బేలా వరకు, ఇచ్చోడ నుంచి డేడ్ర వరకు చేపడుతున్న రహదారుల విస్తరణ పనుల పురోగతిని అధికారులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రహదారుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీ సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టుల భర్తీలో రోస్టర్ విధానాన్ని, ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎంపీ సూచించారు. నియామక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అర్హులైన గిరిజన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే అంశాలపై సమీక్షించారు. పీఎం జన్‌మన్ పథకం అమలులో భాగంగా అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జన్‌ధన్ యోజనతోపాటు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, ప్రయోజనాల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దిశ సమావేశంలో ఎంపీ సూచించిన ప్రతి అంశంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, పరస్పర సహకారంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రతి శాఖ ప్రొటోకాల్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనంతరం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఖేలో ఇండియా పోస్టర్లను ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన వారందరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలోమున్సిపల్‌చైర్‌పర్సన్ అనూష, ఉట్నూర్ ఐటీడీఏ పీఓ మంద మకరంద్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్‌డీఏ పీడీ రవీందర్, ట్రాన్స్‌కో ఎస్ఈ సుభాష్,డీఈఓ మాధవి,డీపీఓ రమేష్, ఐసీడీఎస్ పీడీమిల్కా, దిశకమిటీ నామినేటెడ్ సభ్యులు, వివిధశాఖల జిల్లాఅధికారులు,సిబ్బందితదితరులుపాల్గొన్నారు

పి.ఎం. శ్రీ పాఠశాలల అభివృద్ధికి ఉత్తమ విద్యా విధానాలపై అధ్యయనం

చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్యాబోధన, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లాకు చెందిన 25 మంది పి.ఎం. శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత కో-ఆర్డినేటర్లతో కూడిన బృందం ఈ నెల 21వ తేదీ వరకు 4 రోజుల విద్యా అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరు, మైసూరు ప్రాంతాలలోని ప్రముఖ విద్యాసంస్థల సందర్శనకు సంబంధించిన పర్యటన బస్సును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరులోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ తదితర



ప్రముఖ విద్యాసంస్థలను బృందం సందర్శిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో అమలవుతున్న ఆధునిక విద్యాబోధనా పద్ధతులు, పాఠశాల నాయకత్వ లక్షణాలు, విద్యా ప్రణాళికలు, వినూత్న బోధనా విధానాలు, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తారని తెలిపారు. విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ అధ్యయన పర్యటనలో తెలుసుకున్న అంశాలు, పొందిన అనుభవాలు, ఉత్తమ విధానాలను తమ పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేసి, పి.ఎం. శ్రీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పి.ఎం. శ్రీ పాఠశాలల కో-ఆర్డినేటర్లు, 25 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య అందించాలి

- భాషా నైపుణ్యాలు, గణితంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

- సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్.

బెల్లంపల్లి, నవంబర్ 18, సత్య దీపిక ఉదయం:

సింగరేణి పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషనల్ కార్పొరేట్)



రాజేంద్రప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన తొలిసారిగా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు సింగరేణి హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఇతర అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ సింగరేణి హైస్కూల్‌ను సందర్శించి పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువుపై ఆసక్తి పెంపొందించుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పలు విలువైన సలహాలు, సూచనలు అందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాల మెరుగుదలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థిలో భాషా నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం (ఎల్ఎస్ఆర్డబ్ల్యు) అనే నాలుగు ప్రాథమిక నైపుణ్యాలను విద్యార్థులకు సమర్థవంతంగా నేర్పించాలని సూచించారు. భాషా పరిజ్ఞానంతో పాటు గణితంలోనూ విద్యార్థులు పట్టు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏ విషయాన్నైనా ఆసక్తితో, పట్టుదలతో నేర్చుకునేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై మాట్లాడుతూ విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం పాఠశాలకు బస్సులు ఇప్పటికే వచ్చాయని, త్వరలోనే వాటిని అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఆధునిక విద్యాబోధనకు అనుగుణంగా పాఠశాలలో డిజిటల్ బోర్డులు, ఆధునిక కంప్యూటర్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేయడం ద్వారా బోధనను మరింత నాణ్యంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్. అశోక్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు జనరల్ మేనేజర్ కార్యాలయం ద్వారా, అలాగే కరస్పాండెంట్‌గా తనవంతు సహాయ సహకారాలను నిరంతరం అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, డీజీఎం (ఐడీ) కిరణ్ కుమార్, పర్చేస్ ఆఫీసర్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు, సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాలేజీకి రాకుంటే అడ్మిషన్లు తొలగిస్తాం

- ప్రిన్సిపాల్ విజయలక్ష్మి.

లోకేశ్వరం సత్య దీపిక ఉదయం న్యూస్

విద్యార్థులు క్రమం తప్పకుండా కాలేజీకి వచ్చేటట్లు చూడాలని,లేనియెడల అడ్మిషన్లను తొలగిస్తామని ప్రిన్సిపాల్ అదుముల విజయలక్ష్మి తల్లిదండ్రులను హెచ్చరించారు. లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండా,పుష్పూర్, గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లోకేశ్వరంలో బుధవారం ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు హాజరు శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల ఇళ్లబాట పట్టారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వెళ్తున్నామని చెప్పి, తరగతులకు హాజరవ్వడం లేదన్నారు. సెల్ ఫోన్ మాయలో పడి అనవసరపు కాలయాపన చేస్తూ...చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నారని వ్యసనాలకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నిత్యం తరగతులకు వచ్చేలా చూడాలని వాళ్లు ఏం చేస్తున్నారు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. సమాజంలో చదువు ఆవశ్యకత తెలిపి,విద్యార్థులలో ఆసక్తి పెరిగేలా గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, మైకుల ద్వారా దండోరా వేయించాలని కోరారు. ఇక ఈ కార్యక్రమాలలో గౌతమ్,విట్టల్,వినోద్ కుమార్,ప్రమీల రాణి,చిన్నయ్య, నవీన్,హరీష్,మహేందర్,సాయినాథ్,లు ఉన్నారు.



మంథని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

- గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

- గోదావరి పుష్కరాల నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

మంథని ,నవంబర్18,సత్యదీపిక ఉదయం :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, మంథని ఎస్ఐ సందీప్ కుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు.తనిఖీలో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కేంద్రం, సిబ్బంది కిట్స్, లాకప్,బ్యారక్‌లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను ఎల్లప్పుడూ





పరిశుభ్రంగా ఉంచాలని,5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడిన కమిషనర్ రికార్డులను పరిశీలించడంతో పాటు,కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, సంబంధిత రికార్డులను అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 40 సంవత్సరాలు పైబడిన సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... మంథని పోలీస్ స్టేషన్ అత్యంత కీలకమైన పోలీస్ స్టేషన్ అని తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.కేసుల దర్యాప్తులో ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన విధానాలను పాటిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. రహదారి నిర్మాణ పనులు, పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ముందస్తు ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో భక్తులు,ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రూట్ మ్యాప్, పార్కింగ్,వాహనాల మళ్లింపు,రద్దీ నియంత్రణ వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణ అభివృద్ధితో పాటు అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు నిఘాను మరింత పటిష్టం చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ముఖ్యంగా గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు, వాటి సరఫరా మార్గాలపై సమాచారం సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మంథని పట్టణంతో పాటు పరిసర కాలనీలు,గ్రామాల్లో నిరంతరం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు, యువతకు వివరించి,ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టులు,బ్యాంకింగ్ మోసాలు తదితర సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు,ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో అదనపు బలగాలు, ప్రత్యేక బృందాల సహకారం అందిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. నేరాల నియంత్రణకు సంబంధించి స్థానిక పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట పికెట్లు, పెట్రోలింగ్, వాహన తనిఖీలు, అనుమానితులపై నిఘా వంటి చర్యలను పటిష్టంగా చేపట్టాలని సూచించారు.ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని,చట్టపరమైన పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు, ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల బీమా పరిహారం

- శాలరీ అకౌంట్‌తో కుటుంబానికి అందిన భారీ ఆర్థిక భరోసా. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నామినీలకు చెక్కు అందజేత.

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

విధి నిర్వహణలో భాగంగా కుటుంబ పోషణ కోసం కష్టపడే ఓ సింగరేణి కార్మికుడు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. అయితే ఆయన యూనియన్ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగి ఉండటంతో బ్యాంకు ద్వారా లభించిన బీమా సదుపాయం ఆ కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచింది. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటి రూపాయల బీమా పరిహారాన్ని అందజేసి ఆర్థిక భరోసా కల్పించింది. వివరాల్లోకి వెళితే.. బెల్లంపల్లి స్టేషన్ రోడ్ కాలనీకి చెందిన పులి మూర్తి సింగరేణి సంస్థలోని కాసిపేట గనిలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించేవారు. సింగరేణి కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన గత ఏడాది లక్సెట్టిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబానికి భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. అయితే పులి మూర్తి బెల్లంపల్లి యూనియన్ బ్యాంకు శాఖలో శాలరీ అకౌంట్ కలిగి ఉండటంతో ఆ ఖాతాకు అనుసంధానంగా ఉన్న బీమా సదుపాయం కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచింది. బ్యాంకు నిబంధనల ప్రకారం బీమా క్లెయిమ్ ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం మృతుడి నామినీలుగా ఉన్న భార్య పులి జోత్స్న, తల్లి అనసూర్యకు కోటి రూపాయల బీమా పరిహారాన్ని అందజేశారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి యూనియన్




బ్యాంకు శాఖలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు (హైదరాబాద్), డిప్యూటీ జనరల్ మేనేజర్ నటరాజన్ (కరీంనగర్), బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ చందన్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులైన భార్య పులి జోత్స్న, తల్లి అనసూర్యకు కోటి రూపాయల బీమా చెక్కును అందజేశారు. కుటుంబానికి అండగా నిలిచే ఉద్దేశంతో బ్యాంకు ద్వారా అందిన ఈ పరిహారం ఆపద సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబ ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు, దురదృష్టకర సంఘటనలు ఎప్పుడు ఎదురవుతాయో చెప్పలేమని, అలాంటి సందర్భాల్లో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు బీమా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి బ్యాంకు ఖాతాదారుడు అందుబాటులో ఉన్న బీమా పథకాల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా శాలరీ అకౌంట్ల ద్వారా లభించే బీమా ప్రయోజనాలపై ఉద్యోగులు, కార్మికులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఒక కార్మికుడు తన జీవితకాలంలో సంపాదించిన పొదుపుతో పాటు బ్యాంకు అందించే బీమా సదుపాయాలు కూడా కుటుంబ భవిష్యత్తుకు రక్షణగా నిలుస్తాయని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను ఎవరూ తీర్చలేకపోయినా, ఇలాంటి బీమా పరిహారం కుటుంబ సభ్యులకు ఆర్థికంగా కొంత ఊరటనిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి రూ.3,000 జరిమానా.. ఒకరోజు కమ్యూనిటీ సర్వీస్

- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హన్నన్

మంచిర్యాల , నవంబర్ 18, సత్యదీపిక ఉదయం :

మంచిర్యాలలో మద్యం మత్తులో వాహనం నడుపుతూ ట్రాఫిక్ అనలైజర్ పరీక్షలో 347 రీడింగ్ నమోదైన కుమ్మరి సురేష్‌ను ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసును విచారించిన మంచిర్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమేష్ బుధవారం నిందితుడికి రూ. 3,000 జరిమానా విధించడంతో పాటు, ఒకరోజు పాటు మంచిర్యాల పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే ప్లకార్డులు ప్రదర్శిస్తూ కమ్యూనిటీ సర్వీస్ చేయాలని ఆదేశించారు.ఈరోజు 8 డ్రంక్ అండ్ డ్రైవ్ (DD) కేసులను న్యాయమూర్తి విచారించి రూ.17,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. హన్నన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుల ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ఒకరు చేసే తప్పుకు అమాయకులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఒక్కరి నిర్లక్ష్యం అనేక కుటుంబాల జీవితాలను ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు.వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని, చిన్ననాటి నుంచే వారికి క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తన, సమాజంలో మంచి మార్గంలో నడుచుకునే విధానాలను నేర్పించాలని కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.డి.హన్నన్ తెలిపారు.



31వ వార్డులో నూతన చేయూత

పెన్షన్ల పంపిణీ

అర్హులైన నిరుపేదలకు చేయూత పెన్షన్లు ఎంతో భరోసా - ఎమ్మెల్యే గడ్డం వినోద్.

బెల్లంపల్లి, నవంబర్ 18, సత్య దీపిక ఉదయం:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పట్టణంలోని 31వ వార్డులో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆర్యవైశ్య సంఘం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్, 31వ వార్డు కౌన్సిలర్ బండారి ప్రవంతి ప్రవీణ్ కుమార్ యాదవ్‌తో కలిసి నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెన్షన్ల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బండారి ప్రవంతి ప్రవీణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు, ఇతర అర్హులైన నిరుపేద కుటుంబాలకు చేయూత పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు ప్రతి నెలా అందే పెన్షన్ వారి జీవనానికి భరోసా కల్పిస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. 31వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, వార్డు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు పెద్దలు, స్థానిక ప్రజలు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య కళాశాల నిర్మాణ పనులు
వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం నిర్మల్ పట్టణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ప్రభుత్వ వైద్య



కళాశాలలో సంబంధిత అధికారులతో, నూతన వైద్య కళాశాల నిర్మాణ వివరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన వైద్య కళాశాల నిర్మాణ పురోగతిని శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని విధాలైన సౌకర్యాలతో కూడిన వైద్య కళాశాల నిర్మించాలన్నారు. వైద్య విద్యను అభ్యసించేందుకు వీలుగా అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులు నాణ్యవంతంగా ఉండాలన్నారు. విద్యార్థుల వసతి నివాసాల నిర్మాణాలు కూడా పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో వైద్య విద్యను అభ్యసించి, వసతి పొందేందుకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కళాశాల నిర్మాణ పనులు అన్నింటిని తానే స్వయంగా ప్రతి వారం సమీక్షిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ఆర్ అండ్ బి ఎఈ అంజనేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుతో
రైతులకు నిరంతర ఆదాయం
- తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి- ఐటీడీఏ పీఓ మంద మకరందు

అదిలాబాద్ బ్యూరో, సత్యదీపిక ఉదయం :

గిరిజన రైతులు ఉద్యాన పంటల సాగు చేపట్టి ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



అధికారులను ఆదేశించారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉద్యాన శాఖ నర్సరీని సందర్శించిన ఆయన షేడ్ నెట్, నెట్‌హౌస్‌లలో సాగు చేస్తున్న మునగ, వెదురు, కరోండా, డ్రాగన్ ఫ్రూట్ తదితర మొక్కలను పరిశీలించారు. ఐటీడీఏ, గ్రామీణాభివృద్ధి, ఉద్యాన శాఖల సమన్వయంతో గిరిజన రైతులకు షేడ్ నెట్‌లు అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా ఉద్యానవన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్‌కు సూచించారు.మామిడి తోటలో అంతర పంటగా సాగు చేస్తున్న టమాటా పంటను పరిశీలించి, అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే ఆయిల్ పామ్, కూరగాయలు, మల్బరీ తదితర పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. గిరిజన రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ అందిస్తూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి అలేఖ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎఫ్ఎల్ఎన్ సెల్ సభ్యుల ఇంటర్వ్యూలు
: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్ (FLN) సెల్ సభ్యుల ఎంపిక ప్రక్రియలో భాగంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అర్హులైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా నేతృత్వంలో ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఈ ఎఫ్ఎల్ఎన్ సెల్ కోసం మొత్తం 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ముందుగా వారికి రాత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి ఇంటర్వ్యూలకు ఎంపిక చేసి, అభ్యర్థుల సామర్థ్యాలను ఇంటర్వ్యూ ద్వారా పరిశీలించి నియమించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించి 289 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, పి.సి.ఎస్.ఎ.పి. మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో పూర్తి చేయవలసిన 16 ప్రశ్నలకు సంబంధించి ఇప్పటి వరకు 175 కేంద్రాలలో నమోదు పూర్తయిందని, మిగిలిన కేంద్రాలలోనూ వెంటనే ప్రక్రియ పూర్తి చేసి కొనుగోళ్లకు సిద్ధంగా



ఉండాలని సూచించారు. ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 1 లక్ష 78 వేల 628 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని అంచనా వేయగా, గోదాములతో సహా జిల్లాలో మొత్తం 1 లక్ష 74 వేల 550 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ డ్రైయర్లు, ఆటోమేటెడ్ ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, కాలిపర్స్, హస్క్ రిమూవర్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ధాన్యం నిల్వలకు తగిన ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. ధాన్యం మిల్లింగ్ కోసం జిల్లాలో 33 రైస్ మిల్లులను గుర్తించడం జరిగిందని, వీటిలో 14 బాయిల్డ్ రైస్ మిల్లులు, 19 రా రైస్ మిల్లులు ఉన్నాయని, వీటి మొత్తం మిల్లింగ్ సామర్థ్యం 1 లక్ష 46 వేల 750 మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని రైస్ మిల్లర్లు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలను నియంత్రణలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎల్‌డిఎం తిరుపతి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదు
- అర్హులందరికీ వీబి-జి రామ్ జి పథకం కింద 125 రోజుల పని కల్పించాలి - నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గడువులోగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



మొదటి పేజీ తరువాయి...

వీబి–జి రామ్ జీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఏడాదిలో 125 రోజుల ఉపాధి కల్పించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపాధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించి, పనులు కోరుకునే వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున సోక్‌పిట్‌ల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను పీఎంఏవై పథకంతో అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని, సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 గోడప్రతుల ఆవిష్కరణ

అనంతరం ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 ప్రచార గోడప్రతులను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై జిల్లాలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, వెంకట మాధవ రావు, డీఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది



మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కార్యాచరణ చేపట్టాలి
- బాల్ వివాహ్ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ బ్యూరో, సత్యదీపిక ఉదయం :

బాల్య వివాహాలు లేని జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని సూచించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తు తో పాటు వారి విద్య, ఆరోగ్యం,



సామాజిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఈ సామాజిక దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వ శాఖలన్నీ బాధ్యతతో పనిచేయాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.



నవంబర్ 27న నిర్వహించనున్న బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దే దిశగా తీర్మానాలు చేయడంతో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పోలీసు, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు బాల్య వివాహాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలు, కుటుంబాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాల సమాచారం అందిన వెంటనే స్పందించి వాటిని అడ్డుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మధ్యలోనే చదువు మానేసిన బాలికలను గుర్తించి తిరిగి విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, తల్లీబిడ్డలపై పడే ప్రభావాలపై బాలికలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.కల్యాణ మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు, క్యాటరింగ్ నిర్వాహకులు, మత పెద్దలు, స్వచ్ఛంద సంస్థలను బాల్య వివాహాల నిర్మూలన ప్రచారంలో భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. మైనర్ల వివాహాలకు ఎవరూ సహకరించకుండా అవగాహన కల్పించాలని, మున్సిపల్ అధికారులు సైతం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రభుత్వ శాఖలకే పరిమితమైన బాధ్యత కాదని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా భాగస్వాములై సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా 8వ ఎడిషన్ యూత్ గేమ్స్‌పై జిల్లాలో విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజలకు, ముఖ్యంగా యువతకు క్రీడలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు (DYSO) సమన్వయంతో పనిచేస్తూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఖేలో ఇండియా లోగోలు, కటౌట్లు ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల వరకు ప్రచార కార్యక్రమాలను విస్తరించి యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని, విద్యార్థులు, యువజన సంఘాలు, క్రీడాకారులను భాగస్వాములను చేయాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని, యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ చక్కని వేదికగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణ రూపొందించి ప్రచార కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ప్రవంతి, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, క్రీడా శాఖ అధికారి దయానంద్, డి పి ఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.